




# Voice of Jagadguru

advaitam paramanandam

an e-magazine on advaita





## Jagadguru Vani   అనుగ్రహ భాషణం

## అమాయకులను అవమానించ వద్దు

పాండవులను వనవాసానికి పంపిన తరువాత, దుర్యోధనుడు ఒక కుటిలమైన ఆలోచన పన్నినాడు. అతను ఆర్భాటంగా, మందీమార్బలం తో పాండవులు ఉంటున్న ప్రదేశానికి వెళ్లి వారిని అవమానించాలని అనుకున్నాడు అసూయతో.

సకల రాజలాంచనాలతో, ఆడంబరాలతో, దుర్యోధనుడు బయలుదేరినాడు. దారిలో అడవిలోని ఒక తటాకములో జలకమాడాలని కోరుకున్నాడు. అయితే, దానిని కాపు కాస్తున్న గంధర్వులు అతడ్ని అడ్డుకున్నారు. ఆ తరువాత జరిగిన ఘోరమైన యుద్ధంలో, దుర్యోధనుడు ఓడిపోయి వాళ్ళకు పట్టుబడ్డాడు. ఆ సమీపంలో సంచరిస్తున్న యుధిష్ఠిరుడికి ఈ విషయం తెలిసి, భీమార్జునుల ద్వారా దుర్యోధనుడిని గంధర్వుల నుండి విడుదల చేయించి, భవిష్యత్తులో ఇలాంటి విషయాలలో తల దూర్చ వద్దని సలహా ఇచ్చాడు.

తతో దుర్యోధనం ముక్తం భ్రాతృభిః సహితస్తదా
యుధిష్ఠిరస్తు ప్రణయాదిదం వచనమబ్రవీత్ |
మా స్మ తాత పునః కార్షీరీద్రశం సాహసం క్వచిత్ ||

తాను అవమానించాలనుకున్న యుధిష్ఠిరునిచే రక్షించబడినందులకు దుర్యోధనుడు చాలా సిగ్గుపడ్డాడు. ఎంతటి అవమానకరం! అందరూ తెలుసుకోవలసిన ఒక నీతి వున్నది దీని వెనుక.

సాధూనభిబుభూషుర్హి స్వయమేవాభిభూయతే

గొప్ప వారిని, పెద్దలను, సాదువులను మరియు నిరపరాధులను అవమానపరచాలని ప్రయత్నించే ప్రతి ఒక్కరూ స్వయంగా అవమానపాలౌతారు, కష్టాలపాలౌతారు. అందువల్ల, ఎవ్వరూ అలాంటి ఆలోచనలను చేయకూడదు.

**జగద్గురు శంకరాచార్య పరమ పూజ్యశ్రీ మహాసన్నిధానం శ్రీ శ్రీ భారతీతీర్థ మహాస్వామి శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం, శృంగేరి.**

తెలుగు అనువాదము - శ్రీ భాస్కరానంద నాథ

**Source : VOJ_MARCH_2020/AB-38**

## నమామి భగవత్పాదం

### CHAPTER 5.1 SRI SHANKARA AT VARANASI  వారణాసిలో శ్రీ శంకరులు




శ్రీ శంకరులు వారణాసి చేరుకుని పవిత్ర గంగానదిలో స్నానమాచరించి, శ్రీ విశ్వనాథుని మందిరంలో ప్రార్థనలు చేసి, కొంతకాలం నగరంలోనే ఉన్నారు. ఒక శక్తివంతమైన అయస్కాంతానికి ఇనప ముక్కలు ఆకర్షితమైనట్లుగా, వేదముల యొక్క సూక్ష్మార్థములను అర్థం చేసుకునేంత పరిపక్వత స్థాయి లో ఉన్నవారు వారణాసిలో శ్రీ శంకరుని వైపుకు ఆకర్షించబడ్డారు. వీరిలో శ్రీ శంకరుని మొదటి శిష్యుడు, ప్రసిద్ధ యువ బ్రహ్మాచారి, సన్యాస దీక్షానంతరం అతనికి సనందన అని పేరు పెట్టారు. ఒకరోజు శంకరులు తన శిష్యులతో మధ్యాహ్న పుణ్యస్నానాల కోసం గంగానదికి వెళుతుండగా, నాలుగు కుక్కల గుంపుతో ఒక ఛండాలుడు వారి వద్దకు రావడం గమనించారు. శంకరులు మరియు అతని శిష్యులు అతనిని వారి మార్గం నుండి దూరంగా తొలగమని కోరినారు. దానికి ఛండాలుడు ఈ విధముగా ప్రశ్నించినాడు...

అన్నమయాత్ అన్నమయం అథవా చైతన్యమేవ చైతన్యాత్ |
ద్విజవర దూరీకర్తుం వాఞ్ఛసి కిం బ్రూహి గచ్ఛ గచ్ఛేతి ||

బ్రాహ్మణుడికైనా, ఛండాలునికైనా పాంచభౌతికమైన ఈ శరీరము ఒకే మూలం నుంచి వచ్చినది మరియు ఒకే విధమైన విధులను నిర్వహిస్తున్నది. నీలో వున్నది నాలో వున్నది ఆత్మ ఒక్కటే అయినప్పుడు మరి దేనిని దూరంగా తొలగమంటావు? ఇది బ్రాహ్మణ శరీరము, ఇది ఛండాలుని శరీరము అని అద్వైత స్థితి లో ఎలా భేదము చూపుతావు? మద్యం ఉన్న కుండలో చూసినా, పవిత్ర గంగానదిలో చూసినా సూర్యుడు ఒక్కడే కదా? బంగారు కుండలోని ఆకాశానికి మట్టి కుండలో ఉన్న ఆకాశానికి తేడా ఉన్నదా? సర్వ వ్యాపకమైన, నిష్కళంకమైన ఆత్మ, అన్ని శరీరాలలో ఒకేలా ప్రకాశిస్తుంది, ఇది నిజం కాదా?

శ్రీశంకరులు చండాలుని యొక్క ఆత్మజ్ఞానంతో ముగ్ధుడై, ప్రపంచాన్ని కేవలం ఆత్మగా మాత్రమే చూసి, ఆ విశ్వాసంలో మనస్సు దృఢంగా స్థిరపడిన వ్యక్తి పుట్టుకతో బ్రాహ్మణుడైనా, ఛండాలుడైనా పూజకు అర్హుడు అని ఉద్ఘాటించినారు.

'స్వచ్ఛమైన చైతన్యం మహావిష్ణువులోనూ, ఈగ లోనూ ఒకేలా ప్రకాశిస్తుందని నేను విశ్వశిస్తున్నాను. ఈ ఎరుకలో స్థిరపడినవాడే నాకు గురువు, పుట్టుకతో బహిష్కరణకు గురైనవాడైనా గౌరవానికి అర్హుడు. చైతన్యానికి సమర్పించబడిన వస్తువులన్నీ అసత్యాలు, అవాస్తవాలు, వీటన్నింటిలో అంతర్లీనంగా ఉన్నది స్వచ్ఛమైన చైతన్యం మాత్రమే, ఆ స్వచ్ఛమైన చైతన్యమే 'నేను'. అలాంటి చైతన్యం ఉన్నవాడే నాకు గురువు'. శ్రీ శంకరులు ఈ విషయాన్ని 'మనీషా పంచకం' అన్న గ్రంథము ద్వారా తెలియజేశారు. (ఇంకా వుంది)  **తెలుగు అనువాదము : శ్రీ భాస్కరానంద నాథ.**

"Namami Bhagavatpadam' - **Source: Sri Madhaviya Shankara Digvijayam by Sri Vidyaranya**

Our mail ID : info@voiceofjagadguru.com

||आत्मबोध:|| ||ātmabodha:|| తెలుగు అనువాదము - శ్రీ భాస్కరానంద నాథ



वपुस्तुषादिभिः कोशै-
र्युक्तं युक्त्यावघाततः ।
आत्मानमन्तरं शुद्धं
विविच्यात्तण्डुलं यथा ॥ १६ ॥

వపుస్తుషాదిభిః కోశై-
ర్యుక్తం యుక్త్యావఘాతతః
.
ఆత్మానమంతరం శుద్ధం
వివిచ్యాత్తండులం యథా .. 16 ..

Through discriminative self-analysis and logical thinking one should separate the Pure Self within from the sheaths as one separates the rice from the husk, bran, etc., that are covering it.

सदा सर्वगतोऽप्यात्मा न सर्वत्रावभासते ।
बुद्धावेवावभासेत स्वच्छेषु प्रतिबिम्बवत् ॥ १७ ॥
సదా సర్వగతోఽప్యాత్మా న సర్వత్రావభాసతే .
బుద్ధావేవావభాసేత స్వచ్ఛేషు ప్రతిబింబవత్ .. 17 ..

The Atman does not shine in everything although He is pervading in All. He is manifest only in the inner equipment, the intellect (Buddhi): just as the reflection in a clean mirror.

(Jagadguru Śankarācārya His Holiness Śrī Sannidhanam Śrī Srī Vidhushekhara Bhāratī Mahāswāmiji at Sivagangai May 15-16 , 2017, Vijaya Yatra)

देहेन्द्रियमनोबुद्धि- प्रकृतिभ्यो विलक्षणम् ।
तद्वृत्तिसाक्षिणं विद्या दात्मानं राजवत्सदा ॥ १८ ॥
దేహేంద్రియమనోబుద్ధి- ప్రకృతిభ్యో విలక్షణం .
తద్వృత్తిసాక్షిణం విద్యా దాత్మానం రాజవత్సదా .. 18 ..

One should understand that the Atman is always like the King, distinct from the body, senses, mind and intellect, all of which constitute the matter (Prakriti); and is the witness of their functions.

(Will continue....)

Our mail ID : info@voiceofjagadguru.com

## Aparokṣānubhūtī అపరోక్షానుభూతి



His Holiness 35th Jagadguru Shankaracharya Sri Abhinavavidya Tirtha Mahaswamiji,

अहमेकोऽपि सूक्ष्मश्च ज्ञाता साक्षी सदव्ययः ।
तदहं नात्र सन्देहो विचारः सोऽयमीदृशः ।। १६ ।।

అహమేకోఽపి సూక్ష్మశ్చ జ్ఞాతా సాక్షీ సదవ్యయః .
తదహం నాత్ర సందేహో విచారః సోఽయమీదృశః .. 16 ..

As I am also the One, the Subtle, the Knower,' the Witness, the Ever-Existent and the Unchanging, so there is no doubt that I am "That" (i.c. Brahman). Such is this enquiry.

आत्मा विनिष्कलो ह्येको देहो बहुभिरावृतः ।
तयोरैक्यं प्रपश्यन्ति किमज्ञानमतः परम् ।। १७ ।।

ఆత్మా వినిష్కలో హ్యేకో దేహో బహుభిరావృతః .
తయోరైక్యం ప్రపశ్యంతి కిమజ్ఞానమతః పరం .. 17 ..

Atman is verily one and without parts, whereas the body consists of many parts; and yet the people see (confound) these two as one! What else can be called ignorance but this?

आत्मा नियामकश्चान्तर्देहो नियम्यबाह्यकः ।
तयोरैक्यं प्रपश्यन्ति किमज्ञानमतः परम् ।।१८।।

ఆత్మా నియామకశ్చాంతర్దేహో నియమ్యబాహ్యకః .
తయోరైక్యం ప్రపశ్యంతి కిమజ్ఞానమతః పరం ..18..

Atman is the ruler of the body and internal, the body is the ruled and external; and yet, etc.

Our mail ID : info@voiceofjagadguru.com


(Will Continue….)

[శృంగేరి లేఖలు (Letters of Sringeri)]

**Source: "Glimpses of Grace"**

జగద్గురువులు శ్రీ శ్రీ భారతీతీర్థ మహాస్వామి వారి ఆశీస్సులతో ……

### శ్రీ గురువుల ఔదార్యము – కరుణ




ఈ కథను కాలడిలోని శ్రీ శంకర కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎ. సుబ్రమణి అయ్యర్ వివరించినారు.

త్రివేండ్రంకు చెందిన గొప్ప పండితుడు అయిన  శ్రీ నీలకంఠ శాస్త్రి గారి పర్యవేక్షణలో ఒక విద్యార్థిగా పనిచేయడం  నా అదృష్టం. శాస్త్రి గారు మరియు నేను వార్షిక గణపతి వాక్యార్థ సదస్సు సందర్భంగా శృంగేరిని సందర్శించినాము. ఒకరోజు రాత్రి  చంద్రమౌళీశ్వర పూజ అయిన తరువాత, మహా సన్నిధానం వారు శాస్త్రి గారిని చర్చకు రావలసినదిగా కబురు పెట్టినారు. మేమిద్దరం తిరిగి బయలుదేరే సమయానికి రాత్రి 11 గంటలు దాటింది.

మేము నదిని సమీపిస్తుండగా శ్రీ గురువుల పరిచారకుడు పరిగెత్తుకుంటూ వచ్చి మమ్మల్ని  కలిసినాడు. అతని  చేతిలో తువ్వాలు తో చుట్టిన వస్తువు ఏదో ఉన్నది. మాకు  సంభ్రమాశ్చర్యములు కలిగించే

విధముగా, అతను ఇరవై పండిన పండ్లను మాకు ఇచ్చి, "ఇప్పటికే ఆలస్యం అయినందువలన వంటగది తెరిచి ఉండకపోవచ్చునని శ్రీ గురువులు మీ కోసం వీటిని పంపించినారు" అని బంట్రోతు సెలవిచ్చినాడు.

నిజమే, వారు నదిని దాటి ఆ ప్రక్కనే ఉన్న భోజన శాల కి చేరుకునే సమయానికి, అది మూసి వేయబడి వున్నది. ఆ మరుసటి రోజు వారు, శ్రీ మహా సన్నిధానం వారి దర్శనానికి వెళ్లినప్పుడు, శ్రీ చరణులు ఇలా అన్నారు, "ఫరవాలేదు ఇక మీదట మీరు భోజనము చేసి పూజకు రండి. అందరూ తిన్న తర్వాత, రాత్రి పూట వడ్డించే వ్యక్తులు వంట గదిని శుభ్రపరచాలి, ఆ తరువాతనే వారు బయలుదేరుతారు. మీరు ఆలస్యంగా భోజనానికి వెళితే, అది వారికి మరింత ఆలస్యం అవుతుంది. మరియు ఉదయాన్నే వారు కర్తవ్య నిర్వహణ కోసం రిపోర్ట్ చేయవలసి ఉంటుంది. అర్ధరాత్రి వారు ఇలా ప్రతిరోజూ ఇంటికి చేరుకోవడం వారికి అసౌకర్యముగా వుంటుంది. అన్ని ఆచార వ్యవహార నియమములను నాకు వదిలేయండి"... అని పలికినారు శ్రీ గురు దేవుళ్ళు.

రాత్రిపూట ఆకలితో ఉండకుండా, ఆ చివరి నిమిషంలో పండ్లను పంపించడంలో శ్రీగురువుల ఔదార్యము, చిత్తశుద్ధి మరియు వారి కరుణను తలచుకొని భక్తులు ఆనందంతో పొంగిపోయినారు, లేదంటే వారు ఆ రాత్రి ఆకలితో పస్తు పడుకొని వుండేవారు. అంతేకాక, అన్నింటినీ పరిగణనలోకి తీసుకోని శ్రీ గురు చరణులు చాలా సున్నితమైన పద్ధతిలో అందరికీ ఓ పాఠం బోధించినారు". /***/ తెలుగు అనువాదము : శ్రీ భాస్కరానంద నాథ.

శ్రీ గురో పాహిమాం...పరమ దయాళో పాహిమాం...శృంగేరి జగద్గురో పాహిమాం...శ్రీ భారతీతీర్థ పాహిమాం.. శ్రీ విధుశేఖర భారతీ పాహిమాం....దాసోహం శృంగగిరి నాథ. సర్వం శ్రీ గురు చరణారవిందార్పణమస్తు.


| Editorial Board | | |
|---|---|---|
| Sri P A Murali | Hon' Advisor | Administrator & CEO, Sri Sringeri Mutt & It's Properties, Sringeri |
| Sri S N Krishnamurthy | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| Sri Tangirala Shiva Kumara Sharma | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| B Srimathi Veeramani | Chief Editor | Tirunelveli |
| K M Kasiviswanathan | Hon' Editor | Tirunelveli |
| Sri Bhaskarananda Natha | Writer/Translator | Nellore |



Our mail ID : info@voiceofjagadguru.com